ప్రెస్ రిలీజ్. తేది25.07.2020. జూలై 30 లోపు 100% పంటల నమోదు ను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. శరత్ అన్నారు. కామారెడ్డి తాసిల్దార్ కార్యాలయంలో శనివారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్లో మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా పంటల సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. పంటల వివరాలు నమోదు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏ ఈ ఓ లు క్షేత్రస్థాయిలో పంట పొలాలకు వెళ్లి రైతు సాగు చేసిన పంట, విస్తీర్ణం వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. ఆన్లైన్ లో నమోదైన ప్రకారం అధికారులు ధాన్యం కొనుగోలు చేపడతారని పేర్కొన్నారు. మండలాల వారీగా చేపడుతున్న రైతు కళ్లాలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి మండలంలో రైతు కళ్లాలు త్వరిత గతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈనెల 30 లోపు కళ్లాలు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి సాంకేతిక సహాయకుడు 25కళ్లాల చొప్పున పూర్తి చేయించాలని కోరారు. వీడియో కాన్ఫరెన్స్ జిల్లా అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, డి ఆర్ డి ఓ చంద్రమోహన్ రెడ్డి, ఆర్డీవో నరేందర్, ఏ డి ఏ రత్న, తాసిల్దార్ అమిన్ సింగ్, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు. Dpro...kamareddy.